కంటి వెలుగును నిర్లక్ష్యం చేయకండి

నవతెలంగాణ-తాండూర్

కంటి వెలుగును నిర్లక్ష్యం చేసినట్లయితే బతుకు అంధకారం అవుతుందని ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజీవ్ నగర్ గ్రామపంచాయతీలో కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ కిస్టాఫర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచేంద్రియాలలో కండ్లు ప్రధానమైనవని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి ఇంటిలో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారికి రీడింగ్ గ్లాసులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కంటి వెలుగుకార్యక్రమాన్ని చేపట్టిందని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బానయ్య ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సెక్రెటరీ కల్పన, ఉపసర్పంచ్ రమాదేవి, ఏఎన్ఎం పుష్ప పాల్గొన్నారు.

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

1

శనివారం 22 ఏప్రిల్ 2023

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

నవతెలంగాణ-కెరమెరి

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కాడే, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం మండలంలోని ధనోర గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పూర్తయిన పాఠశాలను ప్రారభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చహత్ బాజ్ పాయ్, ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పిటీసీ సెడ్మకి ద్రుపత బాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, సర్పంచ్ మడావి చిలుక కేశవ్, ఉప సర్పంచ్ రిజ్వాన్, ప్రత్యేకాధికారి ఆడే ప్రకాష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు అశ్రఫ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

అసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీ ఎస్ఎస్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మహమ్మద్ అశ్రఫ్‌పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేస్తూ శుక్రవారం డీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరు జిల్లా స్థాయి అధికారులు అవినీతికి పాల్పడ్డట్లు అష్రఫ్ గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఫిర్యాదు చేశారు. దీనితో అష్రఫ్ కండక్ట్ ఆఫ్ రూల్స్ అతిక్రమించాడనే కారణంగా గత ఏడాది అక్టోబర్ 31న ఇతన్ని సస్పెండ్ చేస్తూ డీఈఓ ఆదేశాలు జారీ చేశారు. తాను ఫిర్యాదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకుండా తననే సస్పెన్షన్ చేయడం పట్ల అష్రఫ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసాడు. దీనితో కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారిని విచారణాధికారిగా నియమించి 2 వారాల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. సుమారు 6 నెలలు గడిచినా విచారణాధికారి నివేదిక అందించక పోవడంతో అష్రఫ్ సస్పెన్షన్ ఎత్తివేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అష్రఫ్ శుక్రవారమే అసిఫాబాద్‌లోని జడ్పీఎస్ఎస్‌లో విధుల్లో చేరారు.

సింగరేణి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుక

నవతెలంగాణ-నస్పూర్

సీసీసీ సింగరేణి పాఠశాలలో 2022-23 పదవ తరగతి విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం త్యాగరాజన్ చేతుల మీదుగా విద్యార్థులందరూ రోబ్, క్యాప్ ధరించి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. పూర్వ విద్యార్థి సంఘం సింగరేణి పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలంటే భవిష్యత్తులో ఏ కోర్స్ చేయాలి అనే అంశంపై కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను డైట్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఎఆర్‌పి నిష్ణాతులు చంద్ర ప్రకాష్ రెడ్డి, జవహర్ బాబు పిల్లలకు తల్లిదండ్రులకు సందేహాలను నివత్తి చేశారు. పూర్వ విద్యార్థులు వారి జీవిత అనుభవాలను విద్యార్థులకు చెప్పి భవిష్యత్తులో వారు ఏవిధంగా ముందుకు వెళ్లాలో తెలియజేశారు. పూర్వ విద్యార్థి సంఘం భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ బడికి, బడి పిల్లలకు, పూర్వ విద్యార్థులకు, సమాజానికి ఉపకరించే మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పించి ముందుకు వెళుతుందని పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి దొనికెన సమ్మయ్య, కోశాధికారి డప్పు సమ్మయ్య, ఉపాధ్యక్షులు కే.శ్యాంసుందర్ సి.రెడ్డి రాజా రెడ్డి, కే.వాణిశ్రీ, సభ్యులు టి.శంకర్, జక్కుల మల్లేష్, కే తిరుపతి, పి.సురేందర్, నల్ల సంపత్, ఎస్.కుమారస్వామి, గోసిక మనోజ్, ఇరుకుళ్ల ప్రవీణ్, కె.కృష్ణవేణి, రేఖా ఠాకూర్ పాల్గొన్నారు.

యువతరానికి ఉద్యోగ కల్పన

- 821 మందికి ఉద్యోగాలు
- ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా
- నియామక పత్రాలు అందజేసిన పాల్వాయి హరీష్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

నిరుద్యోగులైన యువతీయువకులకు ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాల్వాయి హరీష్ అన్నారు. పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. 2800 మంది ఉద్యోగార్థులు జాబ్ మేళాకు దరఖాస్తు చేసుకోగా వారందరికీ వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 54 కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు 821 మందిని ఎంపిక చేశారు. వీరికి జాబ్ ఆఫర్ లెటర్లను పాల్వాయి హరీష్ అందజేశారు. అంతకుముందు పట్టణానికి చెందిన సమాజ సేవకురాలు వైశాలి బియాని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ హిప్నాటిస్ట్ శశి కిరణ్ వ్యక్తిత్వ వికాసంపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పాల్వాయి హరీష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన సిర్పూర్ నియోజకవర్గంలో నిరుద్యోగం ఏ మేరకు ఉందో జాబ్ మేళాను చూస్తే అర్థమవుతుందని అన్నారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేకపోగా చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. భవిష్యత్తులో యువతకు అండగా నిలిచి వారికి ఉద్యోగాల కల్పన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

మండల మహాసభలు విజయవంతం చేయండి

నవతెలంగాణ-దహెగాం

మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించే మండల మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి మెర్పెల్లి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ ఉద్యోగస్తులతో పాటు ఆదివాసులు మహాసభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దిగిడ బక్కన్న, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మహేష్, నవీన్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీతోనే హక్కుల సాధన

నవతెలంగాణ-దహెగాం

ఏఐటీయూసీ ద్వారానే కార్మికుల హక్కుల సాధన సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు నాగుల తిరుపతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమయ్యాయన్నారు. 137వ మే డేను జిల్లాలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గుడిపెల్లి మధూకర్, నాయకులు దామోదర్, ఆనంద్‌రావు, వెంకటేశ్, శోభా పాల్గొన్నారు.

గుండెపోటుతో వికలాంగుడు మృతి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని గట్రావ్పల్లి గ్రామానికి చెందిన ఆత్రం ఏసు(40) అనే వికలాంగుడు గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం గ్రామంలో ఉన్న ఏసు గుండెలో నొప్పిగా ఉందని ఇంటికి వచ్చి అక్కడి నుంచి దేవాపూర్ ఓరియంట్ కంపెనీ ఆస్పత్రికి రావటంతో మంచిర్యాలకు అంబులెన్స్‌లో తరలించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

అక్రమ కట్టడాల తొలగింపు

నవతెలంగాణ-కాసిపేట

సోమగూడెం భరత్‌కాలని గ్రామ పంచాయతీలోని షాపింగ్ కాంప్లెక్స్ వెనకాల గల కాలనీలో దారిని మూసి వేసి అక్రమంగా నిర్మించిన కట్టడాలను పంచాయతీ కార్యదర్శి రాజలింగు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తొలగించారు. దారిని మూసి వేసి గోడ, షెడ్లు నిర్మించడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి అక్రమంగా నిర్మించినట్లు గుర్తించి గోడను, షెడ్ను కూల్చి వేసినట్లు కార్యదర్శి రాజలింగు తెలిపారు.

కార్యదర్శులకు
రెగ్యులర్ ఉత్తర్వులు ఇప్పించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం 2021లో జారీ చేసిన జీఓ ప్రకారం 11 ఏప్రిల్ 2023 నుండి తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలని వెంటనే దానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాటవేణి కష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇలా జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి ఎమ్మెల్యే ఆత్రం సక్కులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓ ప్రకారం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను కూడా రెగ్యులర్ కార్యదర్శిగా గుర్తించాలన్నారు. క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారణ చేయడంతో పాటు అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. 317 జీఓ వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని పరస్పర బదిలీలకు అనుమతించాలన్నారు. డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 28వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ గౌడ్, కోశాధికారి ప్రదీప్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మల్లేష్, రాకేష్, ఉపాధ్యక్షులు మల్లీశ్వరి, మనీష్, వంశీ, ప్రేమ్ సాగర్, జాయింట్ సెక్రటరీలు వికాస్, తిరుపతి, శ్రీకాంత్, రవికుమార్, సభ్యులు శ్రీనివాస్, హరిదాస్, మారుతి శ్రీజ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్
- ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్సై లను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పోలీస్‌స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్యే ఉంటూ పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. తమ పరిధిలోని గ్రామాలపై అవగాహన తప్పని సరిగా ఉండాలని అన్నారు. ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువకావాలని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సిబ్బంది పనితీరుపై సంతప్తిని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సీఐ రాణా ప్రతాప్, ఎస్సైలు రమేశ్, సందీప్, గంగన్న, రాజేశ్వర్, రమన్ కుమార్ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు



నవతెలంగాణ-కౌటాల

గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మల్లాటి వారని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆయన నివాసంలో కౌటాల, చింతలమానెపెల్లి మండలాల బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కార్యకర్తలు పార్టీకి గుండెకాయలాంటి వారన్నారు. పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ కుటుంబమే అన్నారు. మన కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దానికోసం మనమంతా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యత కూడా మనదే అన్నారు. ఈ నెల 25న ప్రతి గ్రామంలో, పల్లెలో బీఆర్ఎస్ జెండాలను ఎగరవేయాలన్నారు. జెండా పండుగలా ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అదేరోజు ఈజ్‌గాంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు, దానికి ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు హాజరు కావాలన్నారు. పార్టీ బలోపేతానికి మన కుటుంబంలోని వారందరి సహకారం ఎళ్లవేళల ఉండాలన్నారు. సమావేశంలో కౌటాల, చింతలమానెపెల్లి మండలాల ఎంపీపీలు బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వసంత్‌రావు, వెంకన్న పాల్గొన్నారు.

25న కాగజ్‌నగర్‌లో బీఆర్ఎస్ క్రియాశీల సమావేశం

బెజ్జూర్ : కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాంలో ఈ నెల 25వ తేదీన బీఆర్ఎస్ క్రియాశీల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. శుక్రవారం బెజ్జూర్, పెంచికల్‌పేట్ మండలాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బెజ్జూర్ మండలకేంద్రంలో రైతువేదికలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సీఎం కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి పార్టీ క్రియాశీల సమావేశానికి హాజరుకావాలని కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రాణహిత నదిపై కౌటాల మండలంలోని గుండాయిపేట్, బెజ్జూర్ మండలంలోని సోమిని వద్ద వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు తమ డిమాండ్లను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు జగ్గాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సకారాం, నాయకులు నరేందర్‌గౌడ్, వెంకన్న, జాహిద్ హుస్సేన్, జావిద్ అలీ, రామకృష్ణ పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గోలేటి గ్రామస్తులకు, బ్యాంకులో అందజేస్తున్న సేవలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకులో ఇస్తున్న రుణాల గురించి, సబ్సిడీ రుణాల గురించి మధ్యవర్తులు ఎవరు లేకుండా బ్యాంకుకు వచ్చి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్‌లో జరిగే మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. డిజిటల్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదామైన బ్యాంకు నుండి సమాచారం వస్తే ఫోన్‌లో సంప్రదించకుండా బ్యాంకుకు వచ్చి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, క్యాషియర్ సురేష్, బ్రాంచ్ స్టాఫ్ జనార్ధన్, ఐకేపీ సిబ్బంది రవి, కృష్ణ పాల్గొన్నారు.

బాధితులకు జడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని నంబాల గ్రామంలో ఇటీవల జరిగిన షార్ట్‌సర్క్యూట్‌తో పూదరి రాజయ్య ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. దాదాపుగా రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం జరగటంతో విషయం తెలుసుకున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి దగ్ధమైన ఇల్లును ఆమె పరిశీలించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మి సౌందర్య ఆనంద్, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, సింగిల్‌విండో చైర్మన్ సంజీవ్, నంబాల సర్పంచ్ చెన్న సోమశేఖర్, వైస్ ఎంపీపీ గజ్జెల సత్యనారాయణ, ప్యాక్స్ చైర్మన్ రంగు మహేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సంఘం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, శంకరమ్మ, తహసీల్దార్ మల్లిఖార్జున్, బీఆర్ఎస్ నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, మురళీగౌడ్, శంకర్, శ్రీధర్, ఆనంద్, సంజీవ్ పాల్గొన్నారు



అంకితభావంతో పనిచేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ఆవరణలో ఆరుగురికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ నియామక పత్రాలను బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ శుక్రవారం అందజేశారు. ఇందులో ఇద్దరికి బెల్లంపల్లి ఏరియాలో, నలుగురికి ఆర్జీ టు ఏరియాలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి చాలా కష్టపడాల్సి వస్తుందన్నారు. కానీ సింగరేణి సంస్థ మాత్రం మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగుల వారసులకు స్థానికంగానే ఉద్యోగం కల్పిస్తుందన్నారు. క్రమశిక్షణతో పనిచేసి ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యసాధనలో భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు మరెక్కడా ఉండవని కొనియాడారు. విధులకు గైర్హాజరు కాకుండా నిత్యం పనిలో నైపుణ్యాన్ని పెంచుకుంటూ పని చేసే సంస్థకు, కుటుంబ ఉన్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి జీకే రణ్‌కుమార్ పాల్గొన్నారు.

'పంట నష్ట వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తాం'

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని వివిధ గ్రామాల్లో కురిసిన ఆకాల వర్షాలకు, ఈదురు గాలులకు మామిడి, వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతినటంతో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని కవ్వాల్ క్లస్టర్ ఏఈఓ అక్రమ్ తెలిపారు. శుక్రవారం రైతులతో కలిసి కస్టర్ పరిదిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జి. గోపాల్ రెడ్డి భారత, జి.ఎల్లారెడ్డి ఉన్నారు.

గాలివాన బీభత్సం.. కూలిన ఇల్లు

మండలం పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో గురువారం తెల్లవారుజామున గాలివాన బీభత్సానికి ఉప్పు చంద్రయ్య ఇల్లు పూర్తిగా గాలిలో కొట్టుకుపోయింది. వర్షానికి ఇంట్లో ఉన్న సామాగ్రి సరుకులు పూర్తిగా తడిసి ముద్దయిపోయాయి. ప్రభుత్వ అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని చంద్రయ్య కోరారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని శుక్రవారం రోజున జడ్పీ చైర్మన్ కోవలక్ష్మీ, ఎమ్మెల్యే ఆత్రం సక్కులను కలసి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఆడ్లూరి కృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు దేవునూరి రమేష్, వారణాసి శ్రీనివాస్, రవి, ప్రచార కార్యదర్శి చీల నితీష్, సురేష్ చారి, సలహాదారులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

దహెగాం : పత్రికా రంగంలో గత కొన్నేండ్లుగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా పత్రికా రంగంలో పనిచేస్తున్న తమకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్యతో పాటు పాత్రికేయులు ముఖషిర్ పాషా, ప్రవీన్, వెంకన్న, రాకేష్, తిరుపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో వరి పంట పరిశీలన

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలోని రేచిని, మర్తిడి శివారులోని వరి పంటలను శుక్రవారం ఏఈఓ మారుతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల వరి పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతి పెరుగుతుంది. కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి క్లోరంట్రానిలిప్రోల్ 80 ఎంఎల్ మందును పిచికారి చేయడం ద్వారా పురుగును సమర్థవంతంగా అరికట్ట వచ్చని తెలిపారు. పురుగుల మందులు పిచికారి చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మోతాదుకు మించి వాడకూడదని సూచించారు. కార్యక్రమంలో అనంతరావు, రైతులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుకు స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపల్ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్ను చెల్లింపులపై మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నస్పూర్ పట్టణ ప్రజలు 2023-2024 ఆర్థిక సంవత్సరం గాను ఇంటి పన్ను ముందస్తుగా చెల్లించి 5 శాతం రాయితీ పొంద వచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశము ఈ నెల 30 వరకు మాత్రమే ఉందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని, నస్పూర్ పట్టణ అభివద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గుడ్లబోరి గ్రామానికి చెందిన ముర్‌ముర్ లక్ష్మికి రూ.16 వేలు, సాండ్‌గాం గ్రామానికి చెందిన కె మొండికి రూ.49,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ మండలకేంద్రంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచేది సీఎం కేసీఆర్ అని అన్నారు. ఆయన వెంట సర్పంచ్‌లు రాందాస్, ధామోధర్, గుండాయిపేట్ ఉప సర్పంచ్ లాహంచు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్‌రావు, నాయకులు మధూకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్



మండలంలోని సుర్జాపూర్, బాదనకుర్తి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సరిత మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు అంగన్‌వాడీ కార్యకర్తల సూచనలు, సలహాలు పాటించి, పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలతతో పాటు స్థానిక ఎంపీటీసీ, సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ సరుకుల పంపిణీ

నవతెలంగాణ-తాంసి

ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జీ టీపీసీసీ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి ముస్లిం కుటుంబాలకు పండుగ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కులమతాలకు అతీతంగా అన్ని కులాలను కంటికి రెప్పలా కాపాడే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ముస్లిం కుటుంబాలు రంజాన్ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారని అన్నారు. నిరుపేద కుటుంబాలకు మావంతుగా ఈ చిన్న సహాయం చేయడం గొప్పగా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగారెడ్డి, రాంరెడ్డి, రామన్న యాదవ్, రాజబలి, కిష్టన్న, వామన్ రెడ్డి ఉన్నారు.

వడగండ్ల వాన.. అపార నష్టం



నవతెలంగాణ-కడెం

మండలంలో గత రాత్రి కురిసిన గాలివాన బీభత్సానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి వైర్లు తెగిపడ్డాయి. చేతికొచ్చిన పంట నేల పాలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన మంతెన అశోక్ సాగుచేసిన 8 ఎకరాల బాస్మతిన్ వడ్ల పంట 15 రోజుల్లో కోసేది ఉండగ పంట మొత్తం గాలివాన బీభత్సానికి నేలకొరిగి దాదాపు రూ.10లక్షల వరకు తీవ్ర నష్టం వాటిల్లింది దాంతో పాటు మరో మూడు ఎకరాల నువ్వు పంట గాలివానకు పూర్తిగా దెబ్బతింది. వఖిల్ నగర్ గ్రామానికి చెందిన గిరిజన రైతు రమేష్ సాగు చేస్తున్న నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగి ధ్వంసం అయింది. కొండుకూర్ గ్రామానికి చెందిన కళ్లెం సతీష్‌రెడ్డికి చెందిన అమ్మకానికి సిద్ధంగా ఉన్న పసుపు పంట గాలి బీభత్సానికి తడిసి ముద్దయింది. నువ్వు పంట నేల పాలయింది. ప్రభుత్వ అధికారులు ఆయా పంటలను సందర్శించి నష్ట పరిహారం అందించి, ఆదుకోవాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పంట పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చేదెలా అంటూ ఆందోళన చెందుతున్నారు. అలాగే నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామంలో నిన్న రాత్రి గాలి వానకు మామిడి కాయలు రాలిపోయినాయి, మొక్కజొన్న నేలకు వంగి రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ బొడ్డు గంగన్న పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంట నష్టం వివరాలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట నష్టం పరిహారం అందేలా చేస్తానని అన్నారు. మండలంలోని నవాబ్‌పేట్ గ్రామంలోని వడగండ్ల వానకు దాదాపు 10 మంది రైతులకు చెందిన 15 ఎకరాల మామిడి తోటలోని మామిడి పంట పూర్తిగా నేలపాలైనదని గుండెలు బాదుకున్నారు. వడగండ్లతో కూడిన వాన రావడంతో మరి కొన్ని గ్రామాల్లో ఇంటిపై కప్పుతో సహా ఇండ్లు కుల్పోయాయి. చాలా చోట్ల రోడ్డు మార్గానికి అడ్డుగా చెట్లు పడిపోయి, ప్రయాణికులకు ఇబ్బంది కలగ చేశాయాని మరికొందరు పేర్కొన్నారు. వడగండ్లతో కూడిన వాన కురవడంతో పలు గ్రామాలలో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు నేలకొరవడంతో గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయానికి వెంటనే అధికారులు పరిశీలించి విద్యుత్ సరఫరా కొనసాగించాలని కోరారు. ఈ అకాల వర్షలతో నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందజేస్తూ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను మండల రైతులు వేడుకున్నారు.





ఐకేపీ వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండల కేంద్రంలోని ఐకేపీ వీఓఏల ఉద్యోగులు నిరవధిక సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్ సందర్శించి, ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమని అన్నారు. ఈ రాష్ట్రంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వేతనాలు పెంచిన ప్రభుత్వం. వీఓఏలకు వేతనాలు ఎందుకు పెంచడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం నిరవధిక సమ్మె బాట పట్టారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సూర్యబాన్, మారుతి, ఐకేపీ వీఓఏ మండల అధ్యక్ష, కార్యదర్శ దర్శనాల అరుణ్ కుమార్, కార్యదర్శి పుర్క దంజి, కోశాధికారి విజయ లక్ష్మీ సత్యనారాయణ, ప్రమోద్, రమేష్, సంతోష్, లావణ్య, రత్నమాల పాల్గొన్నారు.

సిరికొండ : ప్రభుత్వం వీఓఏల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు దత్తాత్రి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో వీఓఏల సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. వీఓఏలు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీఓఏలను ఉద్యోగులుగా గుర్తించి, రూ.26వేల వేతనం ఇవ్వాలని అన్నారు. భీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల సమస్యలపై స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు రాజ్ కుమార్, మంజుల, రాజు, జగదీష్, జంగు, దేవ్‌రావ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : వీఓఏల సమస్యలు పరిష్కారించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిరసన చేస్తున్న వీఓఏలకు సంఘీభావం తెలిపారు. వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, రూ.26 వేల వేతనం అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న డిమాండ్ చేశారు. వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అర్హులకు ప్రమోషన్లు కలిపించాలని కోరారు. రూ.10 లక్షల భీమా సౌకర్యం కలిపించి, వీఓఏల కుటుంబాలకు భరోసా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గంగన్న, పీఓ డబ్ల్యూ నాయకులు లక్ష్మి, లావణ్య, కవిత, నవీన్, వీఓఏ మండల అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు దశరత్, మండల వీఓఏలు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులు..

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న వీఓఏ లకు మండల బీజేపీ నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీఓఏల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు గాండ్ల చిన్నయ్య అన్నారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సారెడ్డి, పోశెట్టి, గోవర్ధన్, రంజిత్, అనిల్, గంగాధర్, రాజు పాల్గొన్నారు.



తాంసి : భీంపూర్‌లో..



గుడిహత్నూర్‌లో...

ముధోల్ : వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముధోల్ నియోజకవర్గం టీజేఎస్ ఇన్‌చార్జీ సర్దార్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దీక్ష శిబిరంలో వీఓఏలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం రూ. 26వేలు, రూ.10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ఫ్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీఓఏలకు వ్యక్తిగత ఖాతాల ద్వారా చెల్లించాలని అన్నారు. వీఓఏలతో ఆన్‌లైన్ పనులు చేయించకూడదని పేర్కొన్నారు. వీఓఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షుడు రాజు, మల్లెపూల ఓమేష్, పోశెట్టి, భోజన్న, నాగమణి, సవిత, లత పాల్గొన్నారు.

గుడిహత్నూర్ : వీఓఏల పట్ల ప్రభుత్వ వైఖరి నశించాలని మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐకేపీ వీఓఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెను దళితశక్తి ప్రోగాం మండలాధ్యక్షుడు బడుగు రాజేశ్వర్ మహరాజ్ శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంలో అంతర్యం ఎమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వేతనాలు పెంచిన ప్రభుత్వం. వీఓఏలకు వేతనాలు ఎందుకు పెంచడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని, వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి వారి డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాకర్, వెంకటేష్, నరేష్, రాజేష్ వీఓఏలు ఉన్నారు.



సిరికొండలో...



లక్ష్మణచాందలో...



ముధోల్‌లో...

అన్నదాతలకు ఆసరాగా సీఎం కేసీఆర్

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

అన్నదాతలకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని పిప్పిల్‌దరి గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅదితిథిగా హజ్రై మాట్లాడారు. ముందుగా మామిడిగూడ నుండి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్‌ర్యాలీలో పాల్గొని కార్యకర్తలు ఉత్సహపరిచారు. దేశంలోని రైతాంగం ఇక్కట్లను తీర్చడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ద్వారా జాతీయ రాజకీయల్లోకి ప్రవేశించారని పేర్కొన్నారు. రైతులకు అండగా దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గ్రామ కమిటీల సభ్యులు గ్రామస్తులతో మమేకమవుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల తీరును వివరించాలని అన్నారు. అదేవిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మనోహర్, ఎంపీపీ గంద్రత్ రమేష్, వైస్ ఎంపీపీ జంగు పటేల్, ఎంపీటీసీ జంగుబాపు, మేస్రం పరమేశ్వర్, సర్పంచ్ పార్వతి బాయి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కుమ్ర విజయలక్ష్మి రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, రైతు సమన్వయ సమితి మండల నాయకులు మంచాల పోతన్న, బీఆర్ఎస్ నాయకుల సెవ్వ జగదీష్, కనక రమణ, గంగయ్య, ఆయా గ్రామ సర్పంచ్‌లు యాదవ్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఈ సారి జరుగబోయే ఎన్నికల్లో ఇంద్రవెల్లి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక కాగ్నే ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ సంయుక్తంగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సర్కార్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిందని అన్నారు. కల్యాణ లక్ష్మీ, రైతుబంధు, పింఛన్లు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ప్రతి గ్రామంలో గల్లీ గల్లీకి సీసీరోడ్లు వేయడం జరిగిందని వివరించారు. మన పథకాలు దేశంలో ఎక్కడ లేవని అన్నారు. ప్రతి ఒక కార్యకర్త గులాబీ పార్టీ పథకాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరెంగా గాంధారి, ఎంపీపీ పి.శోభ, పీఏసీఎస్ చైర్మెన్ మారుతి డోంగ్రే, సోఫియాన్, అంజద్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-కడెం

నేరాల నియంత్రణకే పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తారని ఖానాపూర్ సీఐ నారాయణ అన్నారు. శుక్రవారం కడెం పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని కొండుకూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఖానాపూర్ సీఐ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించగా సరైన వాహన పత్రాలులేని 52 ద్విచక్రవాహనాలు, 3ఆటోలు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నారాయణ నాయక్ మాట్లాడుతూ ప్రజల రక్షణ చర్యలలో భాగంగానే పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తారని అన్నారు. ప్రతి ఒక వాహనదారుడు తన వాహనానికి సంబంధించిన అన్ని రకాల ధృవీకరణ పత్రలను కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలను వాహనదారులు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. అలాగే సైబర్ నేరల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కోసన రాజు, ప్రభాకర్‌రెడ్డి, కొండుకూర్ సర్పంచ్ గొల్ల వేణుగోపాల్, ఖానాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలోని అంబేద్కర్, శివాజీచౌక్ వద్ద కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం బీజేపీ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా ప్రయాణికులకు చల్లటి మంచి నీరును అందించాలినే ఉద్దేశ్యంతో ఈ చలి వేంద్రాలను ప్రారంభించామని అన్నారు. రాబోయే రోజుల్లో తమ ఫౌండేషన్ తరపున మరెన్నో కార్యక్రమాలను ప్రారంబిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నిక్కం దత్త, జనరల్ సెక్రటరీ శివకుమార్, మాజీ ఎంపీటీసీ జీవన్‌రెడ్డి, రాము భర్కాడే, శంకర్ నాగర్కర్, సందీప్ ఠాక్రె పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ, హెచ్‌సీయూ మధ్య అవగాహన ఒప్పందం



నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగం, ఆర్జీయూకేటీ డైరెక్టర్ సతీష్ కుమార్ అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందంతో విద్యార్థులకు, అధ్యాపకులకు శిక్షణ బోధన విషయాల్లో నైపుణ్యాభివృద్ధికి ఎంతోగాను దోహదపడుతుందని వైస్ ఛాన్సలర్ వెంకట్ రమణ అన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ వైస్ ఛాన్సలర్ బీజేరావు, అసోసియేట్ డీన్స్ పావని, నాగసాయి, సృజన, అజయ్ రేవల్లి, శోభా పాల్గొన్నారు.

టీహబ్‌ను సందర్శించిన అధ్యాపకులు..

ఆర్జీయూకేటీ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం శుక్రవారం టీహబ్‌ను సందర్శించారు. టీహబ్ మేనేజర్ శ్రీనివాస్ వీరికి స్వాగతం పలికారు. టీహబ్ ఏర్పాటు దాని ప్రాముఖ్యత అధ్యాపకులకు వివరించారు.

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలైన తాగునీరు, నీడ, కల్పించాలని అదనపు ఏపీడీ రాథోడ్ రవీందర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని ఏమాయి కుంట శివారులో ఉపాధి కూలీల పనులను పరిశీలించారు. కూలీలకు వందరోజుల పనులతోపాటు అర్హులైన లైన ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీడీఓ పుష్ప లత, ఇ సి.శ్రీనివాస్, టీఏ ప్రకాష్ ఉన్నారు.

అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 22 ఏప్రిల్ 2023

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

నవతెలంగాణ-జన్నారం



ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతన పాటించాలని సర్పంచ్‌ల సంఘం తిమ్మాపూర్ సర్పంచ్ జాడి గంగాధర్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవాపూర్‌లో రంజాన్ తోఫా అందజేత

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో రంజాన్ పండగ సందర్భంగా ప్రభుత్వం అందజేసే రంజాన్ తోఫాను ఎంపీపీ రొడ్డ లక్ష్మి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మద్దిమాడ సర్పంచ్ ఆడే జంగు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణా రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వడ్లూరి మల్లేశ్, ఓసీసీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, నాయకులు మాడావి అనంతరావు, వార్డ్ సభ్యుడు సిడం శంకర్, మైనారిటీ నాయకులు ఖైరు, రెహమాన్, ఖాసిం, సాజిద్, అఫ్జల్ పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీపీఓ సరెండర్

నవతెలంగాణ ఆసిఫాబాద్

విదులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా పంచాయతీ అధికారి రమేష్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆసిఫాబాద్ కలెక్టర్ హేమంత్ బొర్కాడే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేవారు. బెజ్జూర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు పెండింగ్, పంచాయతీ సెక్రెటరీల నివేదిక రూపొందించడంలో నిర్లక్ష్యం వహించాడని, గతంలో మెమో ఇచ్చిన తీరు మారకపోవడంతో సరెండర్ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-కోటపల్లి

చెన్నూర్ మండలంలోని లంబాడీపల్లి గ్రామానికి చెందిన గట్టు కిరణ్ గౌడ్ (22) అనే యువకుడు గురువారం అర్ధరాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిరణ్ చెన్నూర్ పట్టణంలో మెకానిక్ పని చేస్తూ గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. గురువారం అర్ధరాత్రి మద్యం తాగి ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీనితో రాత్రి తన గదిలో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లో నుండి కిరణ్ బయటకి రాకపోవడంతో కిటికీలోంచి కిరణ్‌ను చూసిన బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి బాపాగౌడ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై సౌజన్య తెలిపారు.

జంగుబాయి ఆలయానికి షెడ్డు నిర్మించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కెరమెరి మండలంలోని తుమ్మగూడ రాంజీగూడ గ్రామంలోని జంగుబాయి ఆలయం వద్ద షెడ్డు నిర్మించాలని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఆత్రం సక్కును కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మించాలన్నారు. ఆలయ పరిసరాల్లో ఉండడానికి అవసరమైన వసతి లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు వివరించారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట 108 అంబులెన్స్ సిబ్బంది మంచిర్యాలలో వేమనపల్లి బుయ్యారం గ్రామానికి చెందిన మానస అనే గర్భిణికి అంబులెన్స్‌లో ప్రసవం చేశారు. మానసకు పురటినొప్పులు రావడంతో కుటుంబీకులు 108 ద్వారా బెల్లంపల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరీక్షలో కడుపులో బిడ్డకు సమస్య ఉందని గుర్తించారు. అనంతరం కాసిపేట 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో బెల్లంపల్లి నుంచి మంచిర్యాల మాతా శిశు కేంద్రానికి తరలిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున మంచిర్యాల కాలేజీ రోడ్డులో నొప్పుల అధికం అవ్వడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేయడంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డా ఆరోగ్యంగా ఉన్నారు. చికిత్స నిమిత్తం మంచిర్యాల ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ఈఎంటీ ఆత్మారావు, పైలెట్ రాజిరెడ్డిలకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగులకు 25న జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుటగల ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 25న న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడి ఉన్న నిరుద్యోగులు అర్హులని 40 వివిద రకాల కంపెనీలలో 3500 ఉద్యోగాల కోసం ఎంపిక జరుగుతుందని ఆసక్తి అర్హత కలిగిన వారు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు అన్ని రకాల ధృవపత్రాలను తీసుకరావాలని పేర్కొన్నారు. జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

విద్యుద్ఘాతంతో భార్య, భర్తలు మృతి

నవతెలంగాణ-కోటపల్లి

చెన్నూర్ పట్టణంలోని లైన్ గడ్డ ప్రాంతంలో శుక్రవారం ఉదయం విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇంట్లో మోటార్ వేసి నీళ్ళు పడుతున్న క్రమంలో విద్యుత్ ఘతానికి గురై భార్య, భర్తలు ఇద్దరు అక్కడికి అక్కడే మతి చెందారు. వివరాల్లోకి వెళితే లైన్ గడ్డ ప్రాంతానికి చెందిన శశి దేవి(38) ప్రతి రోజూ లాగే నీళ్ళు పట్టే క్రమంలో విద్యుత్ వైర్లు పైపులు తగిలి ఉండటంతో శశిదేవి కి కరెంట్ షాక్ తగిలింది. పక్కనే ఉన్న భర్త బోల్లంపల్లి శ్రీనివాస్(45) వెంటనే బార్య దగ్గరకు రావడంతో అతనికి కూడా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. జీవితాన్ని కలిసి పంచుకోవాలని అనుకున్న దంపతులు చావులో కూడా కలిసి వెళ్లిపోయారని బాధితులు రోదిస్తున్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ బాదిత కుంటుంబాన్ని పరామర్శించారు.

వరి ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని సాధించాలి

- ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ రాజేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు లక్ష్యాలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి స్థాయిలో సాధించాలని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శుక్రవారం ఆర్డీఓ రాజేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, గ్రామాలలో ఐకేపీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ కాంటాలు ఏర్పాటు చేయాలని, నిబంధనల మేరకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ ఇతరత్రా సౌకర్యాలను కల్పించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సుశిక్షులైన వారిని ఇన్‌చార్జ్‌లుగా నియమించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌ల వద్ద సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. తూకం జరిగిన వెంటనే వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సంచులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్, రవాణా, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్ద పట్టణాలతో పోటీగా చెన్నూర్ పట్టణాభివృద్ధి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్



నవతెలంగాణ-కోటపల్లి

చెన్నూర్ పట్టణాన్ని ఇతర పెద్ద పట్టణాలకు పోటీగా అభివృద్ధి పరుస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం చెన్నూర్‌లోని ఎంఆర్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ చెన్నూర్ మండల ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. పట్టణంలోని మధునం పోచమ్మ ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకొని ఆత్మీయ సమ్మెళనంను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూర్ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధిపరుస్తున్నామని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో చెన్నూర్ ప్రగతి తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే విదంగా కృషి చేస్తున్నానని చెప్పారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్, వంద పడకల ఆస్పత్రి, క్రీడా మైదానం, వెజ్, నాన్వేజ్ మార్కెట్, కేసీఆర్ పార్క్, బుస్స్ డిపోను ఏర్పాటు చేస్తున్నామని గుర్తు చేశారు. మండలంలోని గ్రామాల్లో సైతం అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాల్క సుమన్ మండలంలోని ఎంపీటీసీ పరిధి గ్రామాల ప్రజలతో అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అన్నారు. చెన్నూర్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రజల ఆశీస్సులు కావాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి నల్లాల భాగ్యలక్ష్మి, జిల్లా ఇన్‌చార్జి నారాదాసు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ సతీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీపీఐ ప్రజా పోరు యాత్ర

నవతెలంగాణ-భీమిని



మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టి ప్రజా పోరు యాత్ర శుక్రవారం నాల్గవ రోజు రాంపూర్ గ్రామంలో కొనసాగింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, ప్రయివేటు వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూములు కబ్జాలకు పాల్పడుతుంటే సంభందిత అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అసైన్డ్ భూములు పేదలకు పంపిణీ చేయాలని, కబ్జాకు గురికాకుండా సీపీఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు పంపిణీ చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. కొంత మంది వ్యక్తులు మండలంలో ప్రజలను బానిసలుగా చూస్తూ అధికార పార్టీ అండదండలతో అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజల కష్టాలను పరిష్కరించే బాధ్యత సీపీఐ చేపడుతుందన్నారు. ప్రజా పోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోరాడి, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీరలేదని, ఆత్మ బలిదానాలు చేసుకున్న అమర వీరులు కళలు కన్న బంగారు తెలంగాణ ఆకాంక్షను తీర్చే విధంగా సీపీఐ పోరాటాలు చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రజా పోరుయాత్ర దళ సభ్యులు దాగం మల్లేష్, గుండా చంద్ర మాణిక్యం, సాలిగమ సంతోష్, బియ్యాల ఉపేందర్, కామెర దుర్గ రాజు, అందే పురుషోత్తం, అక్కేపల్లి బాపు, ప్రజా నాట్య కళాకారులు పాల్గొన్నారు.

ప్రయివేటుకు దీటుగా సర్కారు బడులు

నవతెలంగాణ-జైనూర్

ప్రయివేటుకు దీటుగా సర్కారు బడులు కొత్త హంగులతో తయారయ్యాయని ఆసిఫాబాదద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం లింగాపూర్ మండలంలోని ఘూంనూర్(కే) గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో పూర్తయిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేటు పాఠశాలలకు దీటుగా కొత్త హంగులతో తయారయ్యాయన్నారు. పాఠశాలలో మౌళిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, నూతన తరగతి గదులు, కుర్చీలు, బేంచీలు, వివిధ రకాల కలరింగ్, ప్రహరీగోడతో పాటు అన్ని రకాల వసతులు ప్రభుత్వం ద్వారా కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల పోషకులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలన్నారు. గ్రామస్తులు కలెక్టర్, ఎమ్మెల్యేకు ఆదివాసీ సాంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా విద్యాధికారి అశోక్, మండల విద్యాధికారి కుడిమెత సుధాకర్, మన ఊరు-మన బడి జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంత్, ఆర్వీఎం డీఈ, ఏఈఈ షశిదర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, స్థానిక సర్పంచ్ కనక జ్యోతిరాం, భీంరావు, గ్రామ పటేల్, మండల నాయకులు భగవంత్‌రావు, లక్యానాయక్, బలిరామ్, ఆత్మారాం, పాల్గొన్నారు.

సోమగూడెంలో కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ-కాసిపేట



సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరంలో ఇటీవల పరీక్షలు చేసుకున్న వారికి ఆర్డర్ ఇచ్చిన కంటి అద్దాలు రావడంతో గ్రామస్తులకు సర్పంచ్ ప్రమీలా గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా సోమగూడెం సర్పంచ్ ప్రమీలా గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరానికి వచ్చి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కంటి పరీక్షలు చేసి దూరం చూపు సమస్య ఉన్న వారికి వెంటనే అద్దాలు ఇస్తున్నారని, దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి ఆర్డర్ పెట్టి సరిపోయే అద్దాలు తెప్పించి ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజలింగు, కంటి వెలుగు వైద్యురాలు సాయి శరణ్య, పీఎంఓ అర్చన, సూపర్‌వైజర్ లక్ష్మి, డీఈఓ పర్వీన్ భాను, ఏఎన్ఎం దేవమణి, యూత్ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు గ్రహీత రాజేష్‌కు సన్మానం

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి నియోజకవర్గంలోని కుల సంఘాల ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కంబాల రాజేష్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నేతకాని సంఘం వర్కింగ్ చైర్మన్ దుర్గం గోపాల్, దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు సముద్రాల మురళీ, ఎరుకల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉండాడి మల్లయ్య, కామెర దుర్గయ్య, మైనారిటీ నాయకులు మునీర్, మాల మహానాడు నాయకులు తోగరి సత్యనారాయణ, సుంకిత సమ్మయ్య, పొట్ట శేఖర్ పాల్గొన్నారు.

కారుణ్య నియామకపత్రం అందజేత



నవతెలంగాణ-నస్పూర్

రెస్క్యూ ప్రమాదంలో మరణించిన అంబాల రాము సతీమణి అంబాల స్పందనకి శుక్రవారం ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ త్యాగరాజు కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి ఉద్యోగి రెస్క్యూ ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని, వారికి వారి కుటుంబానికి సింగరేణి సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవింద రావు, ఏరియా రక్షణాధికారి వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి వెంగల కుమారస్వామి, ఎస్ఈ పర్వేజ్ చంద్రశేఖర్, సీనియర్ పీఓలు కాంతారావు, ప్రకాష్ రావు, రణదీప్ గౌడ్, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి పీవీ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మాటేటి వెంకట రాజయ్య పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు



నవతెలంగాణ-తాండూర్

ఐకేపీ వీఓఏలు చేపడుతున్న సమ్మెలకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షులుసూరం దామోదరరెడ్డి శుక్రవారం తాండూర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దీక్ష శిబిరానికి వెల్ల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్, మాజీ జడ్పీటీసీ బండి పోచం, మాజీ సింగల్ విండో చైర్మన్ రత్నాకర్‌రావు, వీఎస్ఏ నాయకులు వెంకటేష్, సురేష్ కిరణ్ పాల్గొన్నారు.

27న వాహనాల వేలం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలో వివిధ నేరాల్లో పట్టుబడ్డ వాహనాల వేలాన్ని ఈ నెల 27న ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించనున్నట్టు ఎక్సైజ్ సీఐ విలాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు కాగజ్‌నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.


గురుకుల అభివృద్ధిలో భాగసామ్యులు కావాలి



నవతెలంగాణ-తాండూరు

గురుకులాన్ని తమ సొంత ఇంటిలా భావించి అభివద్ధిలో పాలు పంచుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు కోరారు. శుక్రవారం గురుకులంలో జరిగిన ఇంపాక్ట్ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన సౌకర్యాలు అందించడంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సలహాలు ఇస్తూ గురుకుల అభివృద్ధిలో బాగస్వామ్యం అవడంద్వారా మరింత ఉన్నతంగా పిల్లలను తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో జేపీపీ అజిత, పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాగం మహేష్, రేణికుంట్ల సరిత, సభ్యులు ఇప్పరవి, వెంకటస్వామి, రాజులదేవి, జయశ్రీ, బెడ్డల మహేంద్ర కుమార్, గోగర్ల రమేష్, వేల్పుల రాజేందర్, బండారి రవి పాల్గొన్నారు.

ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-జన్నారం

ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తపాల్‌పూర్ సర్పంచ్ నాయినాల తిరుపతి అన్నారు. శుక్రవారం తపాల్‌పూర్ గ్రామంలోని ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫాను అందజేశారు. ముస్లింలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. షాది ముబారక్‌తో పేద ముస్లింలకు బాసటగా నిలిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, పన్నాల విజయ్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 22 ఏప్రిల్ 2023

డీపీఆర్వోను కలిసిన నాల్గో తరగతి ఉద్యోగులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన విష్ణును తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్‌లోని డీపీఆర్వో కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కే.గంగాధర్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం డీపీఆర్ఓను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో సంఘం సెక్రటరీ కే.ఇందిర, జాయింట్ సెక్రటరీ డి.భారతి ఉన్నారు.

చలి వేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-ఇచ్చోడ

మండుతున్న ఎండల దృష్ట్యా, పాదచారులు, ప్రయాణికుల, వాహనదారుల దాహం తీర్చడానికి ఇచ్చోడ ఎంపీటీసీ నిమ్మల శివకుమార్‌రెడ్డి చలివేంద్రాన్ని స్థానిక ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాదచారులు, ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం మార్కెట్‌కి వచ్చే ప్రజల సౌకర్యార్థం వేసవి దృష్ట్యా తాగునీటి కోసం చలి వేంద్రం ఏర్పాటు చేసిన శివ కుమార్‌రెడ్డికి ప్రత్యేక అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, ఎస్‌పీఎం రాకేష్, మాజీ ఎంపీటీసీ, పోశాలు, పోస్టాఫీసు కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.



భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలికి నివాళులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా 25 సంవత్సరాలు పని చేసిన సాతూరి రచన ఈమధ్య క్యాన్సర్‌తో పోరాడి ఇటీవల మరణించింది. దీంతో భౌతిక శాస్త్ర ఫోరం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని కాన్వెంట్ పాఠశాలలో ఎసెస్సీ స్పాట్ మూల్యకనం కేంద్రంలో శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీతతో పలువురు ఉపాధ్యాయులు రచన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత మాట్లాడుతూ రచన విద్యా శాఖకు చేసిన కృషి అనిర్వచనీయమని, ఆమెను ఆదర్శంగా తీసుకొని సైన్స్ ఉపాధ్యాయులు విద్యారంగా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విధులతో పాటు తమ ఆరోగ్యాన్ని విధిగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎసెస్సీ స్పాట్ అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ మద్ది లస్మన్న, జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, భౌతికశాస్త్ర ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్ భౌతిక శాస్త్రం, జీవశాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదల్‌పూర్ ఆలయానికి జీవం పోస్తాం : ఎంపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బేల మండలం సదల్‌పూర్ గ్రామ సమీపంలోని పురాతన భైరందేవ్ మహదేవుని ఆలయాల పురుద్ధరణకు కేంద్ర పురావస్తు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునరుద్ధరించి వెలుగులోకి తేస్తామని ఎంపీ సోయం బాపురావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొండు రాజుల కాలంనాటి భైరందేవ్ ఆలయ అభివృద్ధి గురించి ఇటీవల కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండను కలిసి విన్నవించగా ఇటీవల అధికారుల బృందం సందర్శించిందని త్వరలో నివేదిక అందజేసి ఆదివాసీ ఆలయాలను పునరుద్ధింప చేస్తామని ఎంపీ వివరించారు.

నిరాల రహదారికి నిధులు మంజూరు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నియోజకవర్గంలోని జైనథ్, బేల మండల ప్రజలకు తరోడ బ్రిడ్జి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.40 కోట్ల 24 లక్షల నిధులను మంజూరు చేసిందని ఎంపీ సోయం బాపురావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఆర్ఎఫ్ నిధులతో నిరాల నుండి ఆడ, లాండసాంగ్వి మీదుగా సీసీఐ వరకు 15 కిలోమీటర్ల పొడవునా రహదారి విస్తరణతో పాటు రోడ్డు నిర్మాణం పనులు త్వరలో ప్రారంభించి వర్షాకాలం కంటే ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించినట్టు తెలిపారు.

సహకార బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

సాహకార బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి, తగిన రాయితీలు పొందాలని పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ కరిపే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సహకార సంఘం ఆవరణలో నాబార్డు వారి సౌజన్యంతో కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు. ఎడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరిపే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సొసైటీల ద్వారా రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు సహకార సిరి డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు అందిస్తున్నామని ఈ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపాజిట్ పథకాలు, రుణాలు, ఇన్సూరెన్స్ పథకాలు, సైబర్ నేరాల గురించి ఆట, పాటలతో, ఇంద్రజాల ప్రదర్శన ద్వారా కళాకారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ విలాస్, సీఈఓ ఆశన్న, బ్యాంకు సూపర్ వైజర్ రాజేష్, సొసైటీ సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు రమేష్, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం...

- షెడ్డు కూలి 5 గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్



ప్రకృతి వైపరీత్యంతో గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు ఊహించని నష్టాన్ని చవి చూశారు. మండలంలోనీ మామిడి తోటల్లో మామిడి పంట అధిక శాతం నేల రాలడంతో రైతులకు చేతికందాల్సిన పంట నేలపాలు అయ్యింది. మండలంలోని బీర్నంది, పాత ఎల్లాపూర్, తర్లపాడు, దిలావర్‌పూర్, బాదనకుర్తిలతో పాటు 7 గ్రామాల్లోని 28 మంది రైతులకు సంబంధించి, 42 ఎకరాల్లో మామిడి రైతు నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మండలంలోని తర్లపాడు గ్రామంలో షెడ్డు కూలి పంతంగి రాజేశ్వర్‌కు చెందిన 5 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. పసుపు, మొక్కజొన్న, నువ్వు పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

హిందూ దేవుళ్లను కించపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-గుడిహత్నూర్

హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇన్‌స్టాగ్రామ్ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసిన కాంబ్లే డిగాంబర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని మన్నూరు గ్రామానికి చెందిన డిగాంబర్ గురువారం రాత్రి తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, కించపరిచే విధంగా పోస్ట్ పెట్టడంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని హిందూ సంఘాల సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ లక్ష్మణ్‌రావు వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు చేతుల మీదుగా గంగాధర్‌కు మంజూరైన రూ.24 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి కృషి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-లోకేశ్వరం

అన్ని వర్గాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ రాజుర గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, అలాగే రూ.కోటి 30 లక్షల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు.

సీఎం కేసీఆర్ పాలనలోనే రైతు సంక్షేమం...

రైతుల సంక్షేమం కోసం సీఎం వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సీఎం కేసీఆర్ రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నారని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, పంటలకు గిట్టుబాటు ధర, నిరంతర కరెంట్ సరఫరా, రైతులకు నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులను అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. రైతులకు కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు 28.32లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. టార్పాలిన్లు, వేయింగ్ మిషన్‌లు, గన్ని బ్యాగులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని అన్నారు. హమాలీల కొరత లేకుండా చూడాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి...

మండలంలోని రాజురా గ్రామంలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబులతో కలిసి ప్రారంభించారు.



ఆశాకార్యకర్తలకు సీపీఆర్‌పై శిక్షణ



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ భీంరావ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఆశావర్కర్లకు సీపీఆర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ భీంరావ్ మాట్లాడుతూ డీఎం అండ్ హెచ్ఓ ఆదేశాలు మేరకు ఆశావర్కర్లకు సీపీఆర్ శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటీవల కాలంలో జీవనశైలిలో మార్పులు కారణంగా ఎక్కువగా గుండెపోటు వస్తుందని, అలాంటప్పుడు ప్రాథమికంగా ఏమి చేయాలో తెలియక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తి స్పృహలో ఉన్నాడా లేదా చూడాలని గుండె ఆగిపోయి ఉందా లేదా అని చూసిన తరువాత ఆ వ్యక్తిని ఫ్లాటుగా ఉన్న నేలపై పడుకోబెట్టి గుండె మీద చేతులు పెట్టి గట్టిగా నొక్కి నోటి నుండి గాలి వస్తుందా లేదా అని చెవు పెట్టి చూడాలని అన్నారు. ఇవన్ని చేసే ముందే 108కి సమాచారం ఇచ్చి చేయాలని, అలా చేయడం వలన గుండెపోటుకు గురైన వ్యక్తి గుండె రీస్టార్టు అయి గుండె కొట్టుకోవడం మొదలు అవుతుందని, వెంటనే ఆ వ్యక్తిని హాస్పటల్‌కి తరలించినట్లు అయితే గుండెపోటు వచ్చిన వ్యక్తి మరణించే అవకాశం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మనోహర్, కిరణ్, శిల్పా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

హోంగార్డుల బదిలీ ప్రక్రియ పూర్తి : ఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లాలో హోంగార్డుల బదిలీ ప్రక్రియను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన పారదర్శకంగా శుక్రవారం పూర్తి చేశారు. జిల్లాలో ప్రతి సంవత్సరం హోంగార్డుల బదిలీ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా నిర్మల్ జిల్లా నుండి 62 హోంగార్డులు అదేవిధంగా కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 38 మంది హోంగార్డులు ఆదిలాబాద్ జిల్లాకు రానుండగా వారి స్థానంలో ఆదిలాబాద్ జిల్లా నుండి మొత్తం 100 మంది హోంగార్డులను లక్కీ లాటరీ విధానం ద్వారా బదిలీ ప్రక్రియను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో సాధారణ విధులు నిర్వర్తించే హోంగార్డులు, వాహన డ్రైవర్స్, దోబీలు, వంట పని చేసే వారు, వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మొత్తం 115 మంది హోంగార్డులు బదిలీ ప్రక్రియలో పాల్గొనగా, 100 మంది నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలకు 15 మంది ఆదిలాబాద్ జిల్లాకు కేటాయించినట్లు తెలియజేశారు. బదిలీ ప్రక్రియను అందరూ హోంగార్డుల నడుమ పారదర్శకంగా ఎటువంటి అపోహలు లేకుండా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాసరావు, బి.రాములు నాయక్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు డి.వెంకటి, ఎం వంశీకృష్ణ, జి.వేణు, కే కిరణ్ కుమార్, ఏ.రామకృష్ణ పోలీసు కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్‌లు శంకరమ్మ, సంజీవ్, గంగాధర్, సిబ్బంది రిజ్వానా బేగం, దయానంద్, షామిలి, హోంగార్డ్ యూనిట్ అధికారులు రమేష్, రిజర్వు సిబ్బంది ఉన్నారు.



సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమాజంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని వినాయక్ చౌక్‌లోని శ్రీసరస్వతి శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య పట్ల నేటి భావితరం శ్రద్ధ వహించి రానున్న తరానికి సమాజ సేవతో పాటు సైనికులుగా రాణించాలని అన్నారు. శిశుమందిరాలు క్రమశిక్షణతో పాటు మంచి నడవడికను నేర్పడంలో ఎంత ముందు ఉన్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి కనబరిచి తల్లిదండ్రుల కలలను నిజం చేసే దిశగా పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌతు మనోహర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, నర్సింగ్‌రావు గురూజీ, సతీష్ దేశ్‌పాండే, చదల్వార్ రాజేశ్వర్ తుమ్మల ప్రసాద్, సురేష్, భాస్కరరావు పాల్గొన్నారు.

25న సంయుక్త పూలే సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

నాందేడ్ జిల్లా, కిన్వాట్ తాలూకా ఘోటిలో 25న జరిగే అంబేద్కర్, పూలే జయంతి సంయుక్త సభను విజయవంతం చేయాలని మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే కోరారు. శుక్రవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలోని పూలే గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయంతికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ల సంయుక్త జయంతిని అక్కడ నిర్వహించనున్నామని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అట్టి సభ ఆరోజు సాయంత్రం 6.00 గంటలకి ప్రారంభమవుతుందని చెప్పారు. గత 20 సంవత్సరాలుగా ఆంధ్ర, తెలంగాణలో మాలి కులస్తుల సంక్షేమం కోసం తమ సంఘం పాటుపడుతూ బహుజన కుల నాయకులతో కలిసి అనేక కార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించిందని అన్నారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మాలి కులస్తులు 16 కోట్ల మంది నివసిస్తున్నారని వారి సంక్షేమం కోసం మాలి మహా సంఘం నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. మాలి మహా సంఘంతో బహుజన కుల సంఘాలు కలిసి వస్తున్నాయని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గుర్నులే, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఉమేష్‌రావు ధోలే, కార్యకర్తలు వామన్‌రావు వాడై, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్‌కిషన్ షిండే, విశాల్ గుర్నులే పాల్గొన్నారు.



ఉపాధి హామీలో బయటపడ్డ అక్రమాలు



నవతెలంగాణ-ఉట్నూర్

పేద ప్రజలకు కూలీ పనులు కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రారంభించిన మహాత్మ జాతీయ ఉపాధి హామి చట్టంలో అక్రమాలు జరిగాయని సామాజిక ప్రజా వేదికలో బట్టబయలయ్యాయి. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామి 2019 నుంచి 23 వరకు మండలంలోని 37 గ్రామపంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులపై 12వ సామాజిక ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైయిని కలెక్టర్ శ్రీజ, డీఆర్డీఓ కిషన్, అదనపు డీఆర్డీఓ రవీందర్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ఎంపీడీఓ తిరుమల, ఈజీఎస్ ఏపీఓ రజనీకాంత్ పాల్గొన్నారు. ముందుగా డీఆర్పీలు మండలంలోని ఆయా పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో చేపట్టిన పనుల వివరాలు, అవినితి, అక్రమాలు చోటు చేసుకున్నాయని సామాజిక ప్రజా వేదిక ద్వారా అధికారుల సమక్షంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు పేర్కొన్నారు. కొందరు ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు సైతం మాస్టర్ పేపర్లలో పేర్లు నమోదు చేసుకొని కూలీ డబ్బులు తీసుకున్నట్లు ప్రజా వేదిక ద్వారా వెల్లడించారు. ఇలా మండలంలోని అన్ని గ్రామాపంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవినీతి అక్రమాలు జరిగియాని నిర్ధారించారు. 2019 నుంచి 22 వరకు మండలంలో పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, డంపింగ్ యార్డ్స్, శ్మశాన వాటిక, క్రీడా ప్రాంగణాలతో పలు వ్యవసాయ భూముల్లో ఉపాధి పనులకు సుమారు రూ.27కోట్ల వివిధ పనులు జరిగాయాని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలకు కూలీ పనులు కల్పించాలని లక్ష్యంతో ప్రారంభించిన ఉపాధి హామి చట్టంలో అవినీతి, అక్రమాలకు ఈజీఎస్ సిబ్బంది పాల్పడిన సంబందిత అధికారులు, జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డురంగా ఉందని అన్నారు. సామాజిక తనిఖీలో పాల్గొన్నా అధికారులు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించబోమని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-తలమడుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించి, వారిని సెర్ప్ ఉద్యోగులగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ. 26 వేలతోపాటు రూ.10 లక్షల బీమాతోపాటు, ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షులు వినోద్, గౌరవ అధ్యక్షులు మంత్రి స్వామి, కార్యదర్శి కాడే రామన్న, నాయకులు సమత, రాధిక, నారాయణరెడ్డి, దత్తు, రమేష్, ప్రహ్లాద్, కిషోర్ పాల్గొన్నారు.

బాసర: ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మెకు శుక్రవారం బీజేపీ నాయకులు మద్దతు పలికారు. ఐకేపీ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న సమ్మెకు జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, పట్టణ అధ్యక్షుడు జిడ్డు సుభాష్ యాదవ్ పాల్గొని, సంఘీభావం తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో బీజేపీ ఆందోళన చేస్తుందని అన్నారు.

సామూహిక పారాయణాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గుడిహత్నూర్

జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో శనివారం చేపట్టనున్న హనుమాన్ చాలిసా పారాయణాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తరుణ్ గిత్తే కోరారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో విరాట్ హిందు సమ్మేళనం, శ్రీ హనుమాన్ చాలిసా పారాయణ సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 6 నుంచి 9 వరకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణతో పాటు పోస్టర్‌లను విడుదల చేశారు. ఆయా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

వీర జవాన్లకు బీజేపీ ఘన నివాళి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో గురువారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అమర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఆదిలాబాద్ పట్టణంలోని కార్గిల్ అమరవీరుల స్థూపానికి శ్రద్ధాంజలి ఘటించారు. అమర జవానుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రపంచంలో ప్రధాని నరేంద్ర మోడీకి వస్తున్న ఆదరణ చూడలేకనే శత్రుదేశం ఉగ్ర దాడులకు పాల్పడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జ్యోతిరెడ్డి, వేణుగోపాల్, ఆకుల ప్రవీణ్, జోగు రవి, ఆదినాథ్, కృష్ణ యాదవ్, సోమ రవి, పాల్గొన్నారు.

పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

పండుగలు మతాలకతీతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ నారాయణ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గా పరిసరాలను ఆయన పరిశీలించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై శంకర్ ఉన్నారు.